ప్రజాశక్తి

సోమవారం 17 జూన్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా







ఇబ్రహీంపట్నంలోని మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై రాళ్లతో దాడి చేస్తున్న దుండగులు; దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న కానిస్టేబుల్

మాజీ మంత్రి జోగి ఇంటిపై రాళ్ల దాడి


విద్యాధరపురంలోని దుర్గా కో-ఆపరేటివ్ బ్యాంకు వద్ద ఆందోళనకు దిగిన డిపాజిట్‌దార్లు

దుర్గా కో-ఆపరేటివ్ బ్యాంక్

బాధితుల నిరసన

డిపాజిట్లు చెల్లించాలని డిమాండ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తమ డిపాజిట్ల కాలం ముగిసినా నేటికీ తమకు చెల్లించకుండా దుర్గా కో-ఆపరేటివ్ బ్యాంక్ వారు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తమకు వెంటనే డిపాజిట్లు ఇచ్చి ఆదుకోవాలని కోరుతూ ఆదివారం పలువురు బ్యాంకు బాధితులు నిరసన తెలిపారు. విజయవాడ విద్యాధరపురంలో గల దుర్గా కో-ఆపరేటివ్ బ్యాంక్ వద్ద సంబంధిత బ్యాంకు బాధిత డాపాజిట్‌దార్ల సభ్యులు సమావేశమై తమకు బ్యాంకు యాజమాన్యం త్వరగా డిపాజిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా బ్యాంక్ యాజమాన్యం డిపాజిట్ దారులకు చెల్లింపులు నిలుపుదల చేసిందని వాపోయారు. దుర్గా కో-ఆపరేటివ్ బ్యాంక్ తప్పుడు విధానాలపై గత కొంతకాలంగా రిజర్వు బ్యాంకు ఆంక్షలు విధించిందని గుర్తుచేశారు. తాము ఎక్కువమంది వివిధ ప్రైవేటు ఉద్యోగాలు చేసి, ప్రస్తుతం విశ్రాంత ఉద్యోగులుగా ఉన్నామని, రిటైర్మెంట్ తర్వాత వచ్చిన డబ్బులను ఆ బ్యాంక్‌లో డిపాజిట్లు చేశామని, అయితే నేడు తమ పిల్లల వివాహాలు, వైద్య నిమిత్తం డబ్బులు అవసరం కావటంతో డిపాజిట్లు ఇవ్వాలని కోరినా చెల్లించక పోవటంతో చాలా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోందని ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బాధితులు పి.ఎస్.చరణ్, వి.కె.కుమార్, ఎస్.సత్యకుమార్, ఎన్.పద్మావతి, ఎం.నారాయణబాబు తదితరులు పాల్గొన్నారు. ఇప్పటికైనా డిపాజిట్‌దార్ల ఇబ్బందులను గుర్తించి బ్యాంకు ఉన్నతాధికారులు తమ సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

బందరు అభివృద్ధి పట్టాలెక్కేనా?

- మంత్రి కొల్లు రవీంద్రపై బాధ్యత
- వైసిపి హయాంలో రూ.24 కోట్ల విలువైన నిర్మాణాలు నిలిపివేత

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

2014-19 మధ్య టిడిపి హయాంలో జిల్లా కేంద్రం మచిలీపట్నంలో చేపట్టిన అభివృద్ధి పనులను వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా నిలిపివేసింది. కేటాయించిన నిధులను విడుదల చేయలేదు. దీంతో రూ.24 కోట్ల విలువైన పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మరోసారి టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టింది. మచిలీపట్నం ఎంఎల్ఎగా విజయం సాధించిన కొల్లు రవీంద్రకు మంత్రివర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చోటు కల్పించారు. వైసిపి హయాంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించి త్వరలో పూర్తి చేస్తారని నగర వాసులు ఆశిస్తున్నారు. మచిలీపట్నం కలెక్టరేట్‌లోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయం (ఆర్డీవో), ఈడేపల్లి ప్రాంతంలోని తహశీల్దార్ కార్యాలయాలు బ్రిటీష్ ప్రభుత్వ హయాంలో నిర్మించారు. ఈ భవనాలు శిధిలావస్థకు చేరాయి. వర్షాకాలంలో స్లాబ్ నుంచి నీళ్లు కారతుండటంతో విలువైన రెవెన్యూ రికార్డులు తడిచిపోతున్నాయి. 2018లో అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో ఆర్డీవో కార్యాలయానికి రూ.2.25 కోట్లు, తహశీల్దార్ కార్యాలయానికి రూ.90 లక్షలు కేటాయించారు. రూ.40 లక్షల విలువైన భవన నిర్మాణ పనులు జరిగాయి. రైల్వే స్టేషన్ ప్రాంతం రిజర్వాయర్ ప్రాంగణంలో నూతనంగా మున్సిపల్ కార్యాలయాన్ని నిర్మించడానికి రూ.5 కోట్లు కేటాయించారు. దీనికి 2016 సెప్టెంబర్ 30న శంకుస్థాపన చేశారు. లక్షలాది రూపాయల విలువైన పనులు జరిగాయి. అయితే వైసిపి



ప్రభుత్వ హయాంలో మున్సిపాల్టీని నగరపాలక సంస్థగా అప్‌గ్రేడ్ చేశారు. 42 కౌన్సిల్ వార్డులను 50 డివిజన్లు మార్పు చేశారు. అయినప్పటికీ ఇరుకైన పురాతన భవనంలోనే కార్పొరేషన్ కార్యాలయాన్ని కొనసాగించారు. నూతన కార్యాలయ భవన నిర్మాణాన్ని పునాదుల దశలోనే నిలిపివేశారు. బందరు డ్రైవర్స్ కాలనీ సమీపంలో అమృత స్కీంలో భాగంగా రూ.16 కోట్లతో మురుగునీటి శుద్ధి ప్లాంటు నిర్మాణాన్ని చేపట్టారు. దీనికి సంబంధించి రూ.8 కోట్ల పనులు పూర్తి చేశారు. గత ప్రభుత్వం ఈ పనులను నిలిపివేసింది. మరోసారి అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం ఈ పనులన్నింటినీ త్వరగా పూర్తి చేయాల్సి ఉంది.

ప్రశాంతంగా సివిల్స్ ప్రిలిమ్స్

పేపర్-1కు 49.22 శాతం, పేపర్-2కు 48.88 శాతం హాజరు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలో ఆదివారం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా విజయవాడలో 25 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షకు మొత్తం 11,112 మంది అభ్యర్థులకుగాను ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు జరిగిన పేపర్-1కు 5,469 మంది (49.22 శాతం), మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటల వరకు జరిగిన పేపర్-2కు 5,431 మంది (48.88 శాతం) హాజరయ్యారు.


విజయవాడలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ ఎస్.డిల్లీరావు

నగరంలోని ఎస్ఆర్ఆర్, సివిఆర్ కళాశాల, బిషప్ అజరయ్య జూనియర్ కళాశాల కేంద్రాలను ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎక్కడా ఎలాంటి (మిగతా 2లో)

గొడవలకు అవకాశం ఉన్న ప్రదేశాల్లో

ప్రత్యేక నిఘా

- ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ పిహెచ్.డి.రామకృష్ణ

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్నికల నేపథ్యంలో జరిగిన గొడవలను ఆసరాగా చేసుకుని మళ్లీ గొడవలు పడే అవకాశాలు ఉన్న ప్రదేశాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ పిహెచ్‌డి.రామకృష్ణ ఆదేశించారు. గొడవలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు అధికారులతో ఆదివారం ఆయన నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలోని తన కార్యాలయంలో కమిషనరేట్ పరిధిలోని డిప్యూటీ పోలీస్ కమిషనర్లు, అన్ని డివిజన్ల అసిస్టెంట్ పోలీస్ కమిషనర్లు, ఇన్‌స్పెక్టర్లతో సమావేశమై దొంగతనం, కొట్లాట కేసులు, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ విధానం, నేరాల కట్టడికి ప్రత్యేక చర్యలు, మహిళలు, చిన్న పిల్లలపై నేరాలకు పాల్పడే వారిపైన కఠిన చర్యలు, సైబర్ నేరాలు, గంజాయి, మద్యం అక్రమ రవాణా అరికట్టడం, చేడు నడత కలిగిన వారిపై నగర బహిష్కరణలు, నేరాలకు అలవాటు పడిన నేరస్తులపై పీడీ యాక్ట్‌లు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ తదితర అంశాలపై (మిగతా 2లో)


సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ పిహెచ్.డి.రామకృష్ణ

ముస్లిములకు కలెక్టర్, విఎంసి మేయర్, కమిషనర్ బక్రీద్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - విజయవాడ : కరుణ, ఐక్యత, త్యాగానికి ప్రతీకైన బక్రీద్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులు భక్తిశ్రద్ధలతో జరుపుకుని అల్లా ఆశీస్సులతో సుఖసంతోషాలతో జీవించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆకాక్షించారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ముస్లిములకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారని గుర్తుచేశారు. అల్లా ఆశీస్సులతో జిల్లా అభివద్ధి పథంలో పయనించేలా ముస్లిం సోదర సోదరీమణులు ప్రార్థించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అలాగే విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ముస్లిములకు ఈద్-ఉల్ -అదా శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా రాగద్వేషాలకతీతంగా ముస్లింలందరూ ఈ పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటారని గుర్తుచేశారు. ముస్లిములు నమాజ్ చేసుకునేందుకు ఈద్గాలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

గొడవలకు అవకాశం ఉన్న ప్రదేశాల్లో ప్రత్యేక నిఘా

కూలకుషంగా చర్చించారు. అధికారులకు తగిన సూచనలు, సలహాలను అందించారు. ఈసందర్భంగా సిపి రామకృష్ణ మాట్లాడుతూ నగరంలో క్రమం తప్పకుండా ప్రతిరోజూ అన్ని పోలీస్ స్టేషన్లలో ఫుట్ పెట్రోల్లింగ్ నిర్వహించి అనుమానిత వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కొత్తపేట, అజిత్‌సింగ్ నగర్, నున్న, ఇతర ముఖ్య ప్రాంతాల్లో ఎఆర్ సిబ్బంది సహకారంతో పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్ కేసులపై త్వరగా దర్యాప్తు పూర్తి చేసి, వాటిని కోర్టులో ఫైల్ చేసి, సిసి నెంబర్లు వచ్చేలా చూడాలని సూచించారు. బ్లేడ్ బ్యాచ్, గంజాయిసేవించే, అమ్మే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి జాబితా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ముఖ్యమైన ఫిర్యాదులు, విశేషాలు వంటి వాటిని పైఅధికారులు దష్టికి చేరే విదంగా చూడాలన్నారు. బ్లేడ్ బ్యాచ్, రౌడీ, కేడీ, సస్పెక్ట్, గంజాయి సేవించే వ్యక్తుల మధ్యగానీ, గ్రూప్‌ల మధ్య గాని అంతర్గత విభేదాలు ఉన్నాయా అన్న విషయం గమనించి వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. మహిళలకు సంబంధించిన కేసుల్లో ఎటువంటి అలసత్వం లేకుండా దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. నాటు సారా తయారీ, అక్రమ మద్యం, గంజాయి తదితర అక్రమ రవాణాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని ఎస్ఇబి అధికారులకు ఆదేశించారు. దిశా వాహనాల సిబ్బంది నిర్మానుష్య ప్రదేశాల్లో గస్తీ ఎక్కువగా తిరిగేవిధంగా చూడాలన్నారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరిస్తూ వాటి సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దష్టి పెట్టి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు, చిన్న పిల్లలకు సంబంధించి నమోదైన కేసుల్లో తప్పనిసరిగా నిందితులకు కఠిన శిక్షలు పడేలా కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ విధానం ద్వారా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని, ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిక్కచ్చిగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో డిసిపిలు కె.శ్రీనివాసరావు, ఉదయరాణి, చక్రవర్తి, అడిషినల్ డిసిపిలు టి.కనకరాజు, కష్ణమూర్తి నాయుడు, డి.ప్రసాద రావు, శ్రీహరి, ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఇబి అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సివిల్స్ ప్రిలిమ్స్

లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులకు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేకంగా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశనం చేశారు. పరీక్షలు సజావుగా నిర్వహించడంలో భాగస్వాములైన సూపర్‌వైజర్లు, సహాయ సూపర్వైజర్లు, రూట్ అధికారులు తదితరులకు ఆయన అభినందనలు తెలిపారు. అలాగే పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన రెవెన్యూ, పోలీస్, విద్య, వైద్య ఆరోగ్యం, విద్యుత్, జీవీఎంసీ, ఆర్టీసీ తదితర విభాగాల అధికారులు, సిబ్బందికి కూడా ఆయన అభినందనలు తెలిపారు.


తాడేపల్లిలోని మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ఇంటి వద్ద సెక్యురిటీ అవుట్‌పోస్టును ఆదివారం రాత్రి తొలగించిన దృశ్యం

మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇంటి వద్ద సెక్యురిటీ అవుట్ పోస్ట్ తొలగింపు

వైద్య శాఖలో దళారీ వ్యవస్థను నిర్మూలించాలి

ప్రజాశక్తి - విజయవాడ : ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యవర్గ సమావేశం గొల్లపూడిలోని రాష్ట్ర కార్యాలయంలో బంగారు నాయుడు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేష్ మాట్లాడుతూ రాష్ట్ర వైద్య శాఖలో దళారీ వ్యవస్థను నిర్మూలించాలని ప్రభుత్వాన్ని కోరారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికుల మాదిరిగా వైద్య శాఖలోని ఔట్సోర్సింగ్ కార్మికులను కూడా ఒక ప్రత్యేక సంస్థ ద్వారా నియమించి ప్రతినెలా వేతనాలు ఇవ్వాలని, ఉపాధి భద్రత వంటి చర్యలు చేపట్టాలని నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్ పూదోట మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టు ఏజెన్సీలు నెలలు తరబడి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని, పీఎఫ్ ఈఎస్ఐ లలో ఉన్న అవకతవకలు సరిచేయాలని కోరారు. జీవో నెంబర్ 549 ప్రకారం కనీస వేతనం రూ.16 వేల చెల్లించకుండా ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా చెల్లించడం సరికాదన్నారు. ఈవిషయాలపై నూతన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాలు అందజేస్తామని తెలిపారు.

నిరుద్యోగ భృతి రూ.3 వేలు చెల్లించాలి

ప్రజాశక్తి - విస్సన్నపేట : ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ యువతకు రూ.3 వేల నిరుద్యోగ భతి చెల్లించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లంకా గోవిందరాజులు, షేక్ శుభానీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉద్యోగాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. ఏఐవైఎఫ్ విస్సనపేట మండల ముఖ్యుల సమావేశం పట్టణంలోని మండల కార్యాలయంలో జరిగింది. ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ యువతకు రూ.3 వేల నిరుద్యోగ భతి చెల్లించాలని డిమాండ్ చేశారు.

నగర బహిష్కరణ పొడిగింపు

ప్రజాశక్తి - విజయవాడ : శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న కృష్ణలంక పోలీస్ స్టేషన్ ప్రాంతానికి చెందిన సాలి వెంకటేష్ నగర బహిష్కరణను మరో ఆరు నెలలపాటు పొడిగిస్తూ సిపి రామకష్ణ ఆదేశాలు జారీ చేశారు. వెంకటేష్ వివిధ నేరాలకు సంబంధించి అరెస్టయ్యి జైలుకు వెళ్లి బయటకు వచ్చిన అనంతరం కూడా తమ నేర ప్రవత్తిని మార్చుకోకపోవడంతోపాటు బహిష్కరిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అదుపు తప్పిన ఆర్‌టిసి బస్సు

వ్యక్తి దుర్మరణం

పామర్రు : అవనిగడ్డ నుండి గుడివాడ వేడుతున్న అవనిగడ్డ డిపో ఆర్టీసీ బస్సు రోడ్డు పక్కన నిల్చొన్న వ్యక్తిని ఢీకొనడంతో అతను అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. రోడ్డు పక్కన నిలబడి ఉన్న వ్యక్తిని ఢీ కొట్టడమే కాక అక్కడ ఉన్న వాహనాలను ఢీకొట్టుకుంటూ వెళ్లిపోయింది. పామర్రు - అవనిగడ్డ ప్రధాన రహదారిపై పామర్రు పరిధిలోని నాగపట్నం అక్షయ సీ ఫుడ్స్ సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో గోవాడ సుబ్బారావు(70) అక్కడకక్కడే మతిచెందగా, మరో వ్యక్తి రాంబాబుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఎస్ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ ఘటనపై ఆగ్రహించిన స్థానికులు రహదారికి అడ్డంగా బైఠాయించి ప్రమాదానికి కారకుడైన ఆర్టీసీ డ్రైవర్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.


అదుపు తప్పి వ్యక్తిని ఢీకొన్న బస్సు

భారీ వర్షం

ప్రజాశక్తి - విజయవాడ, గన్నవరం

విజయవాడ నగరం, గన్నవరంలలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా మారిన వాతావరణంతో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన భారీ వర్షం పడింది. నగరంలో రోడ్లు జలమయం అయ్యాయి. గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్లో రోడ్డుపై నీరు నిలిచిపోయింది. వాహన చోదకులు ఇబ్బందులు పడ్డారు. భారీగా గాలులు వేయడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. కొద్దిసేపు ప్రజలు అంధకారంలో ఉండిపోయారు. వర్షం కారణంగా ల్యాండింగ్‌కు అవకాశం లేక బెంగుళూరు - విజయవాడ ఇండిగో విమానం కొద్దిసేపు గాలిలోనే చక్కర్లు కొట్టింది.


గన్నవరంలో జలమయమైన రోడ్డు

దుర్గమ్మకు రికార్డు స్థాయిలో ఆదాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ కనక దుర్గమ్మకు ఆదివారం రికార్డు స్థాయిలో ఆదాయం లభించింది. గత మూడు రోజులుగా దుర్గమ్మ దర్శనానికి రద్దీ విపరీతంగా పెరిగింది. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం 6.30 గంటల వరకు గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా దర్శనం టికెట్ల విక్రయాలు జరిగాయి. దర్శనం ద్వారా సాయంత్రం 6.30 గంటల వరకు రూ.33.5 లక్షల ఆదాయం లభించింది. సాయంత్రం వరకు వివిధ టికెట్ల ద్వారా మొత్తం సమకూరిన ఆదాయం రూ. 54 లక్షల 9 వేల 483 వచ్చింది. దర్శనం టికెట్ల ద్వారా రూ.33,40,200, రూ. 500 టికెట్ల (3236) ద్వారా రూ.16.18 లక్షలు, రూ.300 టికెట్ల (2755) విక్రయం ద్వారా రూ.8,26,500, రూ.100 టికెట్ల (9013) అమ్మకం ద్వారా రూ.9,01,300 ఆదాయం సమకూరింది. కేశఖండన 4936 మంది, లడ్డూ ప్రసాదం (రూ.15) 68,749 లడ్లు, పులిహోర (రూ.10) టికెట్లు 29853, విరాళాల ద్వారా రూ.2,07,780 ఆదాయం వచ్చింది. అలాగే శనివారం మొత్తం రూ.33,39,481 ఆదాయం వచ్చింది. దర్శనం టికెట్ల ద్వారా రూ. 16,82,400, రూ.500 టికెట్లు (1844) రూ. 300 టికెట్లు (925) రూ. 100 టికెట్లు (4458), కేశఖండన 2344 మంది. లడ్డూ ప్రసాదం 41,812 లడ్లు, పులిహోర టికెట్లు 19130, విరాళాల ద్వారా రూ.3,22,057 ఆదాయం వచ్చింది. గత శుక్రవారం మొత్తం రూ.39,74,194 ఆదాయం లభించింది. దర్శనం టికెట్ల ద్వారా రూ.17,97,900, రూ.500 టికెట్లు (1666) రూ.300 టికెట్లు 1125, రూ.100 టికెట్లు (5995), కేశఖండన 3350 మంది, లడ్డు ప్రసాదం 59,082 లడ్లు, పులిహోర టికెట్లు 29,650, విరాళాల ద్వారా రూ.4,06,026 ఆదాయం వచ్చింది.



ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలు

ప్రజాశక్తి-చల్లపల్లి
సహజంగా వేసవి రాగానే కూరగాయల ధరలు పెరుగుతాయి. వర్షాకాలం ప్రారంభం కాగానే ధరలు కాస్త తగ్గుతాయి. కానీ ఈ సంవత్సరం అందుకు భిన్నంగా ఎండాకాలం ధరలు నామమాత్రంగా పెరిగి, వర్షాకాలం మొదట్లో ధరలు అమాంతం చుక్కలను తాకుతున్నాయి. ఉల్లిపాయల నుంచి కూరగాయల వరకు అన్ని ధరలు పెరగడంతో సామాన్యుల పరిస్థితి దారుణంగా తయారైంది. కూరగాయలు, ఉల్లిపాయలు కొనలేని ధరలు ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు అంటూ సామాన్యులు కూరగాయలను, ఉల్లిపాయలను కొనాలంటే లబోదిబోమంటున్నారు.

ప్రస్తుతం దాదాపు అన్ని కూరగాయల ధరలు కిలో 80 రూపాయల వరకు పలుకుతున్నాయి. 15 రోజుల వ్యవధి లోనే ఉల్లిపాయలు, టమాట సహా అన్ని కూరగాయల ధరలు 60 శాతం వరకు పెరిగాయి. డిమాండ్‌కు తగ్గట్టు ఉత్పత్తి లేకపోవడంతో ధరలు పెరుగుతున్నట్టుగా తెలుస్తుంది. మే నెల మూడో వారంలో 20 రూపాయలు పలికిన ఉల్లిపాయల ధరలు, కిలో ప్రస్తుతం 50 రూపాయలకు చేరింది. టమాటా ధర కూడా ప్రస్తుతం కిలో 50 రూపాయలకు పైనే పలుకుతుంది. ఇక క్యారెట్, వంకాయలు, బీన్స్, బీరకాయలతో పాటు ఆకుకూరల ధరలు కూడా అమాంతం పెరిగాయి. అయితే ప్రస్తుతం 19.54 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతున్న పరిస్థితి ఉంది. ప్రజల అవసరాలకు తగ్గట్టుగా ఉత్పత్తి లేకపోవడం, ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతులు చేసుకోవాల్సి రావడం కారణంగా కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలలో బాగా పెరిగిన కూరగాయల ధరలు, ఉల్లిపాయల ధరలు కూరగాయలు కొనాలంటే కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. ప్రస్తుతం నిత్యవసర వస్తువుల ధరలతో పాటు, కూరగాయల పైన కూడా పడుతున్న ధరాఘాతం సామాన్యులకు శరాఘాతంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం కొండెక్కి కూర్చున్న కూరగాయలు, ఉల్లిపాయల ధరలను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటే బాగుంటుందన్న అభిప్రాయం సామాన్యుల నుండి వ్యక్తమవుతుంది.



వైవిబికి పాస్టర్ల అభినందనలు

ప్రజాశక్తి-ఉయ్యూరు: రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా పెనమలూరు నియోజకవర్గ చర్చి పాస్టర్లు మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ ను ఆదివారం కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్ర భుత్వ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడటంతో ఎన్నికల్లో ప్రజలు కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేశార న్నా రు. పాస్టర్ల సంఘం నాయకుడు రాజేశ్ తదితరులు పాల్గొని రాజేంద్రప్రసాద్ ను సత్కరించి అభినందనలు తెలిపారు.



తండ్రులకు సన్మానం

ప్రజాశక్తి-పెదపారుపూడి: మండల కేంద్రమైన పెదపారుపూడి రక్షణ సైన దేవాలయంలో తండ్రులను ఆదివారం సన్మానించారు. అనంతరం మేజర్ వి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ నాన్న ప్రేమకు భావం తప్ప రూపం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ లూర్దుకుమారి, సంఘ పెద్దలు దగాని జోసప్పుత్త భూషణ్ కుమార్, గృహ సమితి స్త్రీలు పీక పద్మ, దగాని గ్రేస్సు, సుమరియమ్మ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో సమగ్రాభివృద్ధి : జయప్రకాష్

ప్రజాశక్తి-చల్లపల్లి: టీడీపీ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని రాష్ట్ర మాజీ కల్లు గీత ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్, సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు తాతా జయప్రకాష్ గౌడ్ అన్నారు. ఆదివారం చల్లపల్లి మండలం నడకుదురు పృథ్వీశ్వర స్వామి దేవస్థానం దర్శించుకుని తన మొక్కు తీర్చుకున్నారు. ఆయనకు ఆలయ అభివృద్ధి కర్త మండవ రవీంద్ర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ ఉద్యోగాలు, పింఛన్ పెంపు, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, నైపుణ్య గణన నిర్ణయాలు అమలు చేసి రాష్ట్ర ప్రజలకు మేలు చేశారన్నారు. 2014లో రాష్ట్రం లోటు బడ్జెట్టులో ఉన్నా



విద్యుత్, ఆర్టీసీ చార్జీలు పెంచకుండా పరిపాలన సాగించిన చంద్రబాబు ప్రస్తుతం గత వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పుల భారం ఉన్నా ధైర్యంగా పేదలకు మేలు చేసే నిర్ణయాలు వెంటనే అమలులోకి తెచ్చారన్నారు. కార్యక్రమంలో తాతా బసవ శంకరరావు పాల్గొన్నారు.

ఐదు సంతకాలతో ప్రజల్లో నమ్మకం : గోవర్ధన్

ప్రజాశక్తి-అవనిగడ్డ: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసి తొలి ఐదు సంతకాలు పెట్టడం ద్వారా ప్రజల్లో ఒక నమ్మకాన్ని కలిగించారని దక్షన్ ప్రైసెస్ అధినేత ఎన్నారై బొబ్బ గోవర్ధన్ తెలిపారు. ఆదివారం ఆయన పత్రికలకు ప్రకటన విడుదల చేస్తూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే యువత నిరుద్యోగుల్లో ఒక విశ్వాసాన్ని కలిగించారన్నారు. డీఎస్సీ పై మొదటి




సంతకం పెట్టగానే మెగా డీఎస్సీ పై అభినందనలు తెలిపారు. గడచిన ఐదేళ్లలో ఒక డీఎస్సీ కూడా వేయకుండా నిరుద్యోగులు పడుతున్న ఇబ్బందులు తాను కళ్లారా చూశానన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. అదేవిధంగా అన్న క్యాంటీన్ పునరుద్ధరణ ద్వారా పేదలు కార్మికులు అనాథలకు తక్కువ ధరకే భోజనం లభిస్తుందని తెలిపార కాగా పెన్షన్లు ఐదేళ్ల ఎదురు చూడకుండా 3 వేల నుండి 4 వేల వరకు ఒకేసారి వద్ధులు వికలాంగులకు వితంతువులకు పింఛన్లు పెంచడం చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ల చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో చిన్న పట్టణాలలో ఎంతోమంది సాంకేతిక నైపుణ్యం లేని వారు చిన్నఉద్యోగాలు చేసుకుంటూ కాలం గడపవలసి వస్తుందని అలాంటి వారిని గుర్తించి నైపుణ్య గణన చేపట్టడం హర్షణీయమన్నారు.

మంత్రి కొల్లు బక్రీద్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)
ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే రంజాన్ తర్వాత పండుగ బక్రీద్ అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ శు భాకాంక్షలు తెలిపారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన బక్రీద్ పండుగను ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. బక్రీద్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులు నూతన ప్రభుత్వంలో ధైర్యంగా, స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనందంగా జరుపుకోవాలని... అల్లాహ్ పై నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగి, ఎదుటి వారికి సహాయం చేయాలని, సేవాభావం కలిగి ఉండాలని తెలియజేసే బక్రీద్ పండుగను సుఖశాంతులతో జరుపుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర కోరారు.

కంప్యూటర్ విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి



విద్యార్థులకు కంప్యూటర్ సర్టిఫికెట్లు అందజేస్తున్న రాఘవరావు

ప్రజాశక్తి-ఉయ్యూరు: నేటి విద్యా వ్యవస్థలో కంప్యూటర్ విజ్ఞానం విద్యార్థి దశ నుండి ఒక భాగం అయిందని నూతన మెలకువలు ఎప్పటికప్పుడు అంది పుచ్చుకోవాలని సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు రాఘవరావు అన్నారు. ఆదివారం ఉయ్యూరు లోని డాక్టర్ జ్యోతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడపబడుతున్న కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ పై అవగాహన ఉన్న ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా సాధన చేస్తూ ఉండాలని ఆయన అన్నారు. రిటైర్డ్ ఐటిఐ ప్రొఫెసర్ డాక్టర్ శివ ప్రసాద్ సహాయ సహకారాలతో విజ్ఞాన కేంద్రంలో ప్రారంభించిన కంప్యూటర్ శిక్షణ తరగతులకు హాజరై శిక్షణ పూర్తిచేసిన 40 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కంప్యూటర్ ఉపాధ్యాయులు సిహెచ్ అనిల్ విజ్ఞాన కేంద్రం బాధ్యులు ఎన్ గోపాల్ ఎస్ కే ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్
మచిలీపట్నంలోని స్థానిక రాబర్ట్‌సన్ పేటలో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 16 నుండి 23వ తేదీ ఆదివారం వరకు కళ్యాణ మహోత్సవాలు వైభవంగా జరుగుతాయని కార్యనిర్వహణాధికారి బి.సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం శ్రీ రంగనాయక స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా మొదటి రోజు శ్రీ స్వామివారిని పెళ్లి కుమారుని చేయుట, విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనము దీక్ష స్వీకరణ అంకురార్పణ వాస్తు పూజ హోమాలు నిర్వహించారు.

రైతులకు పెట్టుబడి సాయం అందించాలి

ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు



మాట్లాడుతున్న గౌరిశెట్టి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-బంటుమిల్లి: రాష్ట్రంలో నూతనంగా అధికారంలో వచ్చిన ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రైతులకు ఇస్తానన్న పెట్టుబడి సాయం రూ.20 వేలు తక్షణం ఇవ్వాలని ఎపి రైతు సంఘం కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు కోరారు. ఆదివారం స్థానిక గుండాబత్తుల ఆంజనేయులు భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని రద్దు చేయడం హర్షణీయమన్నారు. ఆర్‌బికెల ద్వారా నాణ్యమైన వరి విత్తనాలు, 50 శాతం రాయితీపై జింక్ సల్ఫేట్ ఇవ్వాలని కోరారు. గత సంవత్సరం మిచౌంగ్ తుపాన్ నష్టపరిహారం సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ రైతులకు అందరికీ పడలేదని తెలిపారు. కృష్ణాజిల్లాలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, కాలువలు పూడికలు తీయకపోవడం వల్ల అధిక వర్షాలు పడినప్పుడు, తుపాన్లు వచ్చిన సందర్భాల్లో పంటలు నష్టపోవాల్సి వస్తుందని చెప్పారు. 2020 ఏప్రిల్‌లో కురిసిన భారీ వర్షాలకు బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో దాదాపు 4500 మంది రైతులకు సుమారు మూడు కోట్ల రూపాయలు నష్టపరిహారం ప్రకటించారని, ఆ మొత్తం సిఎఫ్ఎంఎస్‌లో ఉందని, ఆ పరిహారం నేటికీ రైతులకు అందలేదని చెప్పారు. నూతన ప్రభుత్వం ఆ మొత్తాన్ని నేరుగా రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల కార్యదర్శి లంకదాసు అజయ్ ఘోష్, సీనియర్ నాయకులు సుజ్జానం జనార్ధనరావు, నాయకులు గౌరిశెట్టి వెంకటేశ్వరరావు, వెంట్రపాటి శ్యామసుందర్, జన్యావుల కన్నారావు పాల్గొన్నారు.



పృథ్వీశ్వరస్వామిని దర్శించుకున్న ఎంపి

ప్రజాశక్తి-చల్లపల్లి: మండలం నడకుదురులోని ప్రాచీన శైవక్షేత్రం పృథ్వీశ్వర స్వామిని రాజ్యసభ సభ్యులు కనక మేడల రవీంద్రకుమార్ దంపతులు దర్శించుకున్నారు. పృథ్వీశ్వర స్వామి దేవస్థాన రాజగోపుర వార్షికోత్సవ వేడుకలు పురస్కరించుకుని ఆదివారం తెల్లవారుజామున ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ పర్యవేక్షణలో ఆలయ సమగ్ర అభివృద్ధి ప్రదాత మండవ రవీంద్ర, రమణకుమారి దంపతుల ఆధ్వర్యంలో వేద పండితులు కంఠంరాజు సాయి గణపతి దీక్షితులు స్వామి వారికి పూజలు అభిషేకాలు చేశారు.

పేదలకు అందిస్తున్న సేవలు ముదావహం

ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎంఎల్ఎ బొండా

విజయవాడ : ది కృష్ణా డిస్ట్రిక్ట్ ఆటో ఫైనాన్షియర్స్ అసోసియేషన్ పేదలకు అందిస్తున్న సేవలు ముదావహమని శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఆదివారం ఉదయం విజయవాడలోని అమ్మ కల్యాణమండపంలో ది కృష్ణా డిస్ట్రిక్ట్ ఆటో ఫైనాన్షియర్స్ అసోసియేషన్ స్వర్ణోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఆరోగ్యశ్రీ వైద్యసేవలు అందలేదని, అయితే టిడిపి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని హామీ ఇచ్చారు. ది కృష్ణా డిస్ట్రిక్ట్ ఆటో ఫైనాన్షియర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ 1974లో సంఘం నెలకొల్పామని, స్వర్ణోత్సవాల్లో భాగంగా 500 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు, కళ్లజోళ్ళు కూడా అందిస్తున్నామని, ఈ నెల 19న అమ్మ కళ్యాణమండపంలో రహదారి భద్రతా సదస్సు నిర్వహిస్తున్నామని, 22న మురళీ ఫార్చ్యూన్ హోటల్‌లో స్వర్ణోత్సవాలు జరుపుతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణోత్సవాల కమిటీ ఛైర్మన్ విజికె ప్రసాద్, ఫెడరేషన్ ఆఫ్ ఫైనాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్.రాధాకృష్ణ, కోనేరు బసవేశ్వరరావు, బొబ్బ నారాయణరావు, వల్లూరి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ బొండా ఉమా

రాష్ట్ర మంత్రులను కలిసిన ఎంప్లాయీస్ కమిటీ

ప్రజాశక్తి - నందిగామ : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన పలువురు మంత్రులను కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసింది. ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర ఛైర్మన్ బొప్పరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కె.సుమన్ మంత్రులను కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ బాల వీరాంజనేయ స్వామి, మైనింగ్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, తాటికొండ ఎమ్మెల్యే శ్రవణ్‌కుమార్లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు జి.సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.



కొల్లును సన్మానిస్తున్న ఎంప్లాయీస్ కమిటీ సభ్యులు

సుజనాను కలిసిన కొల్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ ఎమ్మెల్యే వై.సుజనా చౌదరిని రాష్ట్ర మైన్స్ జియాలజీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. దుర్గగుడి ఇఒ రామారావు కూడా ఎమ్మెల్యే సుజనాను కలిసి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి సత్కరించగా వేదపండితులు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ ఇంద్ర కీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం వారికి సేవ చేసే అవకాశం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు, 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య పాల్గొన్నారు.

పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేస్తా

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేస్తానని పశ్చిమ ఎంఎల్ఎ వై.సుజనాచౌదరి చెప్పారు. ఆదివారం పశ్చిమ నియోజకవర్గం తారాపేట్ మారుతి టాకీస్ రోడ్డులో గల పెంట్ హౌస్‌లో సుజనా చౌదరిని టిడిపి, జనసేన, బిజెపిల సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి శాలువాతో బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా సుజనాచౌదరి మీడియాతో మాట్లాడుతూ ఇంద్రకీలాద్రి శ్రీఅమ్మవారి ఆశీస్సులతో పశ్చిమ నియోజకవర్గం ప్రజల దీవెనలతో మంచి మెజార్టీతో గెలిచినట్లు తెలిపారు. పశ్చిమలో ప్రతి ఒక్క డివిజన్లో ప్రణాళిక తయారు చేసి వాటర్, రోడ్లు, డ్రైనేజీలు, కొండ ప్రాంతం మెట్లు, కరెంటు తదితర అభివృద్ధి పనులు చేస్తామన్నారు. విద్యా యువతకు ఉద్యోగాలు సమస్యలపైన ప్రత్యేక దృష్టి పెట్టి ఎక్కడ ఏ కొరతా లేకుండా ప్రతి పనిని నెరవేరుస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బి.శివకుమార్ పట్నాయక్, బిజెపి ఎన్టీఆర్ జిల్లా ట్రెజరర్ అవ్వారు బుల్లబ్బాయి, బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా మీడియా కన్వీనర్ మానేపల్లి మల్లికార్జునరావు, టిడిపి సీనియర్ నాయకులు నాగుల్ మీరా, బిజెపి నాయకులు పైలా సోమినాయుడు, పైలా సతీష్, జనసేన ఆంధ్ర ఎన్నికల కన్వీనర్ బాడిత శంకర్, కార్పొరేటర్ ఉమ్మడి చంటి తదితరులు పాల్గొని సుజనాచౌదరికి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ నగరాల సీతారామ స్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థాన అధ్యక్ష కార్యదర్శులు లింగిపిల్లి అప్పారావు, మరుపిళ్ల హనుమంతరావు సుజనాను కలిసి శాలువతో సత్కరించారు.



సుజనా చౌదరిని కలిసిన మంత్రి కొల్లు రవీంద్ర, దుర్గగుడి ఇఒ సుజనా చౌదరి, తదితరులు

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - భవానీపురం : సమాజం పట్ల ప్రతి ఒక్కరు ఎంతో కొంత సేవాభావాన్ని కలిగి ఉండాలని ప్రజా వైద్యశాల ఎం.డి డాక్టర్ వి. శ్రవణ్ కుమార్ (బి.ఏ.ఎం.ఎస్) అన్నారు. ఆదివారం ప్రజా వైద్యశాల కబేళా సెంటర్ బ్రాంచ్‌లో ఫాదర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతిన వెంకట మహేష్, సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరూ ఆర్థికపరమైన ఇబ్బందులు పడుతూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. సామాజిక దృక్పథంతో ఎంతో కొంత సమాజానికి సేవ చేయాలన్న లక్ష్యంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ఈ శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో ఉచిత ఓపితో పాటు, రూ.2500 విలువలు గల బి.ఎం.డీ, బ్లడ్ పర్సంటేజ్ వైద్య పరీక్ష కూడా ఉచితంగా అందించామని చెప్పారు. కాగా ఈ వైద్యశిబిరంలో బీపీ, షుగర్ వ్యాధులకు, స్త్రీల రుతు సమస్యలకు డాక్టర్ రమ్య (ఎం.ఎస్, ఓ.బి.జి) ఆధ్వర్యంలో కన్సల్టేషన్ అందించారు. బియండి పరీక్షలు అనంతరం డాక్టర్. వై. రత్నాకర్ (ఎంఎస్. ఆర్థో) పర్యవేక్షణలో కన్సల్టేషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా వైద్యశాల ఆసుపత్రి సిబ్బంది పాల్గొని అవసరమైన వారికి పరీక్షల అనంతరం ఉచిత మందులు పంపిణీ చేశారు.



ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న నగర మేయర్ భాగ్యలక్ష్మి



మానవతా ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులు

విద్యార్థులకు మానవతా ప్రతిభా పురస్కారాలు

విజయవాడ : ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 15 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతిభా పురస్కారాలు అందజేసింది. స్థానిక స్వాతంత్య్ర సమర యోధుల భవనంలో ఆదివారం ఉమ్మడి కృష్ణా జిల్లా మానవతా సంస్థ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. గడచిన ఏడాది కాలంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్షించారు. పదో తరగతిలో ప్రథమ ద్వితీయ, తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రోత్సాహక నగదు, మోమెంటో, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మానవతా సంస్థ సెంట్రల్ కమిటీ ఛైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు పొట్లూరి వీర శేషగిరిరావు, ఉపాధ్యక్షులు వేమూరు బాబూరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి దావులూరు సాంబశివరావు ప్రతినిధులు చెరుకూరి బాబు, కృష్ణారెడ్డి, వోతుకూరి వెంకటేశ్వర్లరావు, సత్యానందం తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థానానికి వెళ్లాలని తోటి సమాజంలో గొప్ప వారిని స్ఫూర్తిగా పొందాలని మరొక పది మందికి మీరు కూడా చేయూతనివ్వాలని సూచించారు.



మంత్రి కుటుంబానికి వేదాశీర్వచనం ఇస్తున్న వేద పండితులు

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మను రాష్ట్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కుటుంబంతో వచ్చి దర్శించుకున్నారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం అనంతరం వేదాశీర్వచనం చేయించగా ఆలయాధికారులు ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. అనంతరం మల్లేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు, మంత్రికి అమ్మవారి 'శ్రీ కనకదుర్గప్రభ వైభవం' పుస్తకాన్ని అందజేశారు.

దుర్గమ్మను దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి

అమ్మవారి ఆలయానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు విచ్చేయగా, ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఇఒ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ

ఆలయానికి రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి పి.నారాయణ దంపతులు ఆదివారం విచ్చేశారు. ఆలయ ఈవో కె.ఎస్. రామారావు వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దర్శనం కల్పించి అనంతరం వేదపండితులచే వేదాశీర్వచనం చేసి, ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.



మంత్రి నారాయణ దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం



న్యాయమూర్తి దంపతులకు చిత్రపటం ఇస్తున్న ఇఒ రామారావు

ఎస్‌జిఎస్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని శ్రీమతి గెంట్యాల శకుంతలమ్మ కళాశాలలో 1987–1990 బ్యాచ్ బిఎ విద్యార్థులు ఆదివారం స్థానిక టీచర్స్ కో ఆపరేటివ్ భవనంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన పూర్వ విద్యార్థులు రోజంతా తమ పాత అనుభవాలను నెమరు వేసుకుంటూ సంతోషంగా గడిపారు. విద్యార్థి నాయకుడు వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను అనుభూతులను పంచుకున్నారు.

వర్మ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండలంలో తెలుగుదేశం పార్టీలో నాయకుడిగా ఉంటున్న నేత వర్మ జన్మదిన వేడుకలు ఆదివారం జరిగాయి. ఫెర్రీలోని ఆయన స్వగృహం నుండి ర్యాలీగా బయలు దేరి ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్‌కు చేరు కుని బాణాసంచా కాల్చి ఆయనకు కార్య కర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వృద్ధులకు నిత్యావసర సరుకులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మొగల్రాజపురానికి చెందిన పేద వృద్ధులు సిద్ధమ్మ, అంజ మ్మ, సోమయ్య ఏ పని చేయలేని స్థితిలో కాలు పనిచేయక, తినడానికి తిండి లేక సహాయం కొరకు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయిం చారు. ఈ నేపథ్యం లో ఆదివారం దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీస్ వారి తరఫున రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను త్రీటౌన్ కానిస్టేబుల్ దేవయ్య వారి ఇంటికి వెళ్లి సహాయం అందించారు. పేదవారికి ఆపదలో ఉన్న వారికి సహాయం అందిస్తున్న దీవెన ఫౌం డేషన్ సభ్యులకు వృద్ధులు కృతజ్ఞతలు తెలిపారు.



కనకదుర్గానగర్ వద్ద గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ శ్రీ కనక దుర్గానగర్ ఎంట్రన్స్ వద్ద అనుమానాస్పద స్థితిలో ఆదివారం ఒక పురుషుని మృతదేహం పడి ఉంది. ఈ విషయమై వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం... రోడ్డుపై పడి వున్న ఆ వ్యక్తి వయస్సు సుమారు 60 సంవత్సరాలు ఉంటుందని, ఎత్తు సుమారు 5.6, రంగు చామనచాయ, గుండు గీయించుకుని ఉన్నాడు. ఆకుపచ్చ రంగు షర్ట్, ఆకు పచ్చ రంగు లుంగీ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వన్‌టౌన్ పోలీసులు గుర్తు తెలియని మృతదేహాన్ని ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీకి తరలించారు. మృతుని వివరాలు తెలిసిన వారు వన్‌టౌన్ సిఐ 9440627076, ఎస్ఐ 9440627054 లకు సంప్రదించాలని కోరారు.



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

శిథిలావస్థలో ప్రభుత్వ కార్యాలయాలు



ప్రజాశక్తి-గన్నవరం: ప్రభుత్వానికి ఎంతో ఆదాయం సమకూర్చే శాఖల భవనాలు శిధిలావస్థకు చేరాయి. చినుకు పడి తే కారిపోతున్నాయి. అధికారులతో పాటుసిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. రెవెన్యూ కార్యాల యం 1924 లో కట్టారు. కారు రాయితో 20 అడుగుల ఎత్తులో పెంకుటిళ్లు నిర్మించారు. వేసవి కాలం లోపల ఎంతో చల్లగా ఉంటుంది. అధికారులు, సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేసేవారు. ఏసీలతో కూడా పని లేదు. అంతటి చల్లగా ఉంటుంది. అటువంటి కార్యాల యం పెంకుల్ని కోతులు పీకి ధ్వంసం చేశాయి. దీంతో వర్షాలకు కారడం మొదలై లోపలున్న చెక్కలు కుళ్లిపోయి భవనం పైకప్పు పాడైంది. నిదానంగా పెంకులు రాలి కింద పడుతున్నాయి. అయితే భవనం రాతి గోడలు కావడంతో చాలా స్ట్రాంగ్ ఉన్నాయి. పైకప్పు మారిస్తే సరిపోతుం ది. కానీ ఇంజనీరింగ్ అధికారులు దానికి అంగీకరించలేదు. దీంతో భవనం అంతా కారిపోయి. పెంకులూడి పడుతుండటంతో లోపల పనులు చేయడానికి సిబ్బంది భయపడతున్నారు. రికార్డు లు తడుస్తున్నాయి. కంప్యూటర్లు దెబ్బతింటున్నాయని సిబ్బంది చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్ర భుత్వం కొత్త భవనం ఏర్పాటుకు నిధులు మంజూరు చేసింది. అయితే ఏడాది కాలంగా పనులు సా..గుతున్నాయి. ఇసుక కొరత వల్ల మరో ఏడాదికి భవనం పూర్తవదని అంటున్నారు. పాత పె కుటిల్లులోనే అధికారులు పనులు చేయాల్సి ఉంటుంది. ఈ బాధల నుండి ఎప్పటికి విముక్తి కలుగుతుందో తెలియడం లేదని చెబుతున్నారు. మండలంలో 21 పంచాయతీల్లో ప్రజలకు రెవెన్యూ సేవలు అందిస్తున్న కార్యాలయంలో అ ధికారులు ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి కొత్తకార్యాల యం నిర్మాణానికి ఇసుక వచ్చేలా చూడాలని కోరుతున్నారు.

పడిపోతానంటున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పడిపోతానంటోంది. 1921లో ఈ భవనం నిర్మించారు. గన్నవరం, ఉంగుటూరు మండలాల్లోని భూ రిజిస్ట్రేషన్లు ఇక్కడే జరుగుతాయి. ప్రభుత్వానికి అధిక ఆదాయ ౖ సమకూరేకార్యాలయాల్లో ఇదొకటి. ఏడాదికి రూ.20 కోట్లు ఆదాయం వస్తుంది. అటువంటి కార్యాలయానికి కొత్త భవనం కట్టేందుకు అధికారులుముందుకు రావడం లేదు. భవనం శిధిలవె పడిపోడానికి సిద్ధంగా ఉంది. భవనంపై తాత్కాలిక మరమ్మత్తులు చేసి అధికారులు, సిబ్బంది పనులు చేస్తున్నారు. గట్టి వర్షం పడితే కారిపోతుంది. ఆవరణ అంతా పల్లంగా ఉండటంతో చెర ఎవులా మారుతోంది. భవనం కారడంతో లోపల రికార్డులు తడిసి పాడవుతున్నాయి. వాటిని జా గత్తగా పెట్టుకోడానికి సిబ్బంది నానా తంటాలు పడుతున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పం దించి నూతన భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. కొత్త భవన సముదాయానికి ప్రతిపాదనలు వెళ్లాయి. అయితే పాత భవనం పూర్తిగా పడేయడాని కి ఆఫీసును వేరొక అద్దె భవనంలోకి మార్చాలి. అద్దె భవనాలు దొరక్కపోవడంతో ప్రతిపాదనల ఏ ఆగాయి. నిధులు మంజూరు చేసినా అద్దె భవనం సమస్యగా మారింది. దీంతో కొత్త భవనం ఏర్పాటు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ఎంఆర్ఓ కార్యాలయం



సిఎంను కలిసిన కొనకళ్ల

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును ఆదివారం టిడిపి కృష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కృష్ణాజిల్లాలో మొత్తం 7 నియోజకవర్గాల్లో గెలిచినందుకు చంద్రబాబు నాయుడు కొనకళ్ల నారాయణరావును అభినందించారు. అనంతరం వారు కష్ణాజిల్లాలో తాజా రాజకీయ పరిణామాల గురించి చర్చించడం జరిగినది. చంద్రబాబును కలిసిన వారిలో రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కొనకళ్ల జగన్నాధరావు ఉన్నారు.

బక్రీద్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సమైక్యతను, సమానత్వాన్ని పెంపొందిస్తూ త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులు ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనందంగా జరుపుకోవాలని, కృష్ణాజిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ముస్లిం సోదరులు కూడా దేవునిపై నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగి, ఎదుటివారికి సహాయం చేయాలనీ, సేవాభావం కలిగి ఉండాలని తెలియజేసే బక్రీద్ పండుగను సుఖశాంతులతో జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు.




వెనిగండ్లను కలిసిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ ఎమ్మెల్యేగా అత్యధిక మేజార్టితో గెలచిన వెనిగండ్ల రామును ఆదివారం గుడివాడ డివిజన్ రెవెన్యూ అధికారి పద్మవతి మర్యదపురకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజవర్గంలోని రెవిన్యూ సింబంది ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని ఎమ్మెల్యే రాము కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో కార్యాలయం డిటి బాలాజీ, సిబ్బంది పాల్గొన్నారు.


మంత్రి అచ్చెన్నాయుడుకు సత్కారం

ప్రజాశక్తి-గన్నవరం: రాష్ట్ర వ్యవసాయ శాఖ, సహకార శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును విజయవాడ కరెన్సీ నగర్ లోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర టిడిపి నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావు నేతత్వంలో కష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ గుత్తా శివరామకష్ణ కష్ణ, కష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ మైనేని మురళీ కష్ణలు అచ్చెన్నాయుడును ఆదివారం కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణాజిల్లా మెట్ట ప్రాంతంలో వేలాది ఎకరాలలో పామాయిల్ పంటను సాగు చేసిన రైతులకు గత వైసిపి ప్రభుత్వం డ్రిప్,స్ప్రింక్లర్ ఇరిగేషన్ కు కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన సబ్సిడీలను కూడా ఇవ్వకుండా దిగమింగి ఒక పైసా కూడా రైతులకు ఇవ్వలేదని మన ప్రభుత్వంలో ఈ సబ్సిడీలను పునరుద్ధరించి ఇవ్వాలని కోరారు.



ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తాం : కొలుసు

ప్రజాశక్తి-గన్నవరం: రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు రాబోయే రోజుల్లో కష్టపడి పని చేస్తూ వారి కోరికలను నెరవేరుస్తామని రాష్ట్ర గహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి అన్నారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించి ఇటీవల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన ఆదివారం సాయంత్రం బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ లో కొలువుదీరిన శ్రీ అభయ ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ క్రమంలో ఆలయ



అర్చకులు మంత్రికి స్వామివారి చిత్రపటాన్ని అందించారు. అనంతరం ఆయన ఆలయం వెలుపల పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కషి చేస్తూ కష్టపడి పనిచేస్తామన్నారు. కూటమికి ఘన విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తొలుత హనుమాన్ జంక్షన్ లోనికి ప్రవేశించిన మంత్రికి కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు, పెదపాడు, నూజివీడు మండలాల కూటమి పార్టీ నాయకులు దయాల రాజేశ్వరరావు, చలమల శెట్టి రమేష్ బాబు, సుంకర సుభాష్ చంద్రబోస్, అట్లూరి శ్రీనివాసరావు, వేమూరి శ్రీనివాసరావు, నూతక్కి వేణు, అక్కినేని చందు, లింగం కిషోర్, దేవినేని డెలా రాము, అట్లూరి రమేష్, మట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మోపిదేవి ఆలయంలో కరికల్ వలవెన్

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి గ్రామంలోని శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికల్ వలవెన్



ఆది వారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు, ఆలయ పండితులు, అర్చక స్వాములు ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. వలవెన్‌ను ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వణాధికారి నల్లం సూర్యచక్రధరరావు ఆలయ మర్యాదలతో సత్కరించి, ప్రసాదాలను అందించారు.

వేమవరంలో యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ఆదివారం సంధర్భంగా శ్రీ అమ్మవారిని సుమారు 20 వేల మంది భక్తులు దర్శించుకొని, అమ్మవారికి పాలపొంగళ్లు సమర్పించి వారి యొక్క మొక్కుబడులు తీర్చుకున్నారు. దేవస్థానమునకు విచ్చేసిన యాత్రికులకు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు తగు ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించండి : వెనిగండ్ల

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడలో విద్యుత్ సమస్యలను త్వరగతిన పరిష్కరించాలి, కోతలు లేకుండా విద్యుత్ సరఫరా అంద చేయాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విద్యుత్ అధికారులను కోరారు. ఆదివారం స్థానిక ఏలూరురోడ్డులోని ప్రజావేదికలో ఎమ్మెల్యే రాము విద్యుత్ అధికారలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహింవారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ పాడైన స్ట్రీట్ లైట్ల స్థానంలో కొత్త లైట్లు, కొత్త లైన్లు ఏర్పాటు చేయాడానికి అధికారులు అంచనాల రూపొందించిన తర్వాత ప్రభుత్వం నుండి నిధులు తీసురావడం జరుగుతుందన్నారు. కొద్దిపాటి వర్షానికే ప్రజలు గంటల తరబడి విద్యుత్ కోతల సమస్యలు ఎదుర్కొంటున్నారు. రానున్న రోజుల్లో అనవసరంగా విద్యుత్ కోతల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవలన్నారు. ఈ



విద్యుత్ శాఖ అధికారలుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాము

సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకలు బూరగడ్డ శ్రీకాంత్, విద్యుత్ శాఖ ఏడీలు వెంకటేశ్వరరావు, దశరథ్, ఏఈలు సుబ్బారెడ్డి, బానుప్రకాష్, ఫణీంద్ర, తదితరులు పాల్గొన్నారు.



బోర్‌వెల్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ : గ్రామీణా ప్రాంతంలో నీటి కొరతను లేకుండా చేసేందుకు హైదరాబాద్ మాధపూర్‌కు చెందిన హెడ్ డిజిటల్ వర్క్స్ ప్రైవేటు లిమిటెడ్ సహాయ సహకారములతో మంచినీటి సరఫరకోసం బోర్‌వెల్ వేయడం అభినందనీయమాని వెంకటరాఘవాపురం సర్పంచ్ కాకరాల సుబ్రాసుచంద్రబోసు (సురేష్) అన్నారు. ఆదివారం నందివాడ మండలం వెంకటరాఘవాపురం గ్రామ పంచాయతీ వద్ద మంచినీటి బోర్‌వెల్ పనులను సర్పంచ్ సురేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



వెంకట్రామ్ పర్యటన

ప్రజాశక్తి-చల్లపల్లి: మండలం పరిధిలోని పలు గ్రామాల్లో అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తనయుడు యువనేత మండలి వెంకట్రామ్ ఆదివారం పర్యటించారు. పురిటిగడ్డ టీడీపీ నేత మాతంగి శ్రీనివాసరావు ఇటీవల మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. యార్లగడ్డ మాజీ సర్పంచ్ బొబ్బా కృష్ణారావు తల్లి బేబీ సరోజిని ఇటీవల కన్నుమూయగా కృష్ణారావును పరామర్శించారు. వెంకట్రామ్ వెంట ఎంపీటీసీ రాజులపాటి అంకమ్మ, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కైతేపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పరుచూరి సురేష్, మాజీ ఎంపీటీసీ దేవభక్తుని గోపాలకృష్ణ, తొట్టెంపూడి పెద రంగారావు తదితరులు ఉన్నారు.

కనుమరుగవుతున్న కందిసాగు


కందిచేను

చుక్కలంటుతున్న కందిపప్పు ధర
సాగుపై ఆసక్తి చూపని రైతులు

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రతి ఇంటిలోనూ పప్పు నిత్యావసరమే. వాణిజ్య పంటల మోజులో పడి అపరాల సాగు నేడు కనుమరుగైపోయింది. గతంలో కంది, పెసర, మినుము, బొబ్బర్లు పంట సాగు చేసేవారు. కాలక్రమేణా అపరాలపై రైతులు పూర్తిగా ఆసక్తి తగ్గించారు. మరోవైపు వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో ఈ పంటకు పెట్టిన పెట్టుబడులు రాని పరిస్థితులు నెలకొన్నాయి. పైగా పత్తి, మిరప కొంచెం ఆదాయం కూడా ఎక్కువగా ఉందనేది రైతుల నమ్మకం. అందువల్ల అపరాల సాగు పూర్తిగా తగ్గిపోయింది.

మందకోడిగా సాగు...

మండలంలో కౌలు రైతులు 2,500 మందికి పైగా ఉన్నారు. రైతులు వెయ్యికి పైగా ఉన్నారు. మండల వ్యాప్తంగా 10,000 ఎకరాలకు పైగా వ్యవసాయం సాగు చేస్తున్నారు. దీంతో మిర్చి, పత్తి పంటలపైనే మక్కువ చూపిస్తున్నారు. గతంలో కంది పంట కూడా సాగు చేసేవారు. నేడు ఏ గ్రామంలో చూసినా పత్తి, మిర్చి పంటలే దర్శనమిస్తున్నాయి, దీనికి తోడు అక్కడక్కడ జొన్న పంటలు కూడా కనిపిస్తున్నాయి. రైతులు 10 సంవత్సరాల క్రితం పత్తిలో కూడా కంది సాగు చేపట్టేవారు. రాను రాను చీడపీడలు అధికంగా రావడంతో సాగు పట్ల రైతులు మక్కువ చూపటం లేదు. దీంతో మండల స్థాయి కాకుండా నియోజకవర్గ స్థాయిలో కూడా కంది సాగు కనుమరుగైపోయింది. మార్కెట్లో కందిపప్పు ధర చుక్కలు చూస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం కందు సాగును ప్రోత్సహించడం లేదు. ఏ గ్రామంలో చూసినా కంది సాగు పూర్తిగా కనుమరుగైపోయింది గతంలో రైతులు పత్తి సాగు చేస్తున్నప్పుడు ఐదు వరసలకు ఒకసారి కందిసాగు చేపట్టేవారు. అంతేకాకుండా గట్ల వెంబడి మిరప మొక్కలు, గోంగూర, బంతిపూలు సాగు చేసేవారు. కందికే ఆశించిన తెగుళ్ల మిగతా పంటలపై ప్రభావం చూపడంతో కంది సాగుపై ఆసక్తి పూర్తిగా తగ్గిపోయింది. గతంలో 10 గ్రామాల్లో 100 ఎకరాలకు పైగా కంది సాగు చేపట్టేవారు. మండల స్థాయిలో 10 ఎకరాలో కూడా కంది సాగు చేపట్టడం లేదు. కంది సాగు చేసినప్పుడు ప్రతి రైతు ఇంట్లో కందులు పుష్కలంగా ఉండేవి. నేడు మార్కెట్లో, కిరాణా దుకాణాల్లో, కేజీ కందిపప్పు 160 రూపాయలకు కొనుగోలు చేసుకుని వస్తున్నారు. గ్రామీణ ప్రాంతం సైతం కూడా దుకాణాల్లో కందిపప్పును కొనుగోలు చేస్తున్నారు. రైతుల ఇళ్లల్లో పండిన కందులను బంధువులు కూడా పంపించేవారు.

నాసిరకం విత్తనాలతో నష్టాలు..

మేలైన కంది విత్తనాలు రైతులకు అందుబాటులో లేకుండా పోయాయి. రైతులు పండించిన పంటల్లో కొంతమేర విత్తనాలను ఉంచుకొని వాటిని విత్తనాలుగా వాడేవారు. క్రమేపి కంది సాగు తగ్గిపోవడంతో విత్తనం కూడా కరువైంది. నాణ్యమైన కంది విత్తనాలు కేజీ రూ.600 పైగా ధర పలుకుతోంది. వస్తున్న విత్తనాలు నాశిరకంగా ఉండటంతో కాపు సరిగా కాయక రైతులు వరంగల్ నష్టపోతున్నారు. కందిసాగును ప్రోత్సహించడంతో వ్యవసాయ శాఖ తరపున హైబ్రిడ్ కంది విత్తనాలు అందించి పంటలను ప్రోత్సహించాలని మండల రైతులు కోరుతున్నారు.


రమాదేవి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ వసంత

జూపూడి మాజీ సర్పంచి మృతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామ మాజీ సర్పంచి అవుటి రమాదేవి ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదివారం జూపూడిలో ఆమె మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట స్థానిక నాయకులు, తదితరులున్నారు.

19న కొబ్బరి చిప్పల వేలం పాట

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈనెల 19వ తేదీ బుధవారం ఆలయం వద్ద కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కుకు టెండర్ కం బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ పామర్తి సీతారామయ్య తెలిపారు. ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేవాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా ఉదయం 10 గంటలకు జరిగే బహిరంగ వేలంపాటలో పాల్గొనేవారు రూ.50వేల ధరావత్ చెల్లించి పాల్గొన వచ్చని ఇఒ సీతారామయ్య తెలిపారు. ఆలయం వద్ద ఇఒ కార్యాలయంలో వివరాలకు సంప్రదించొచ్చని ఇఒ తెలిపారు.

అన్నదానం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ చెరువు బజార్ సాయి నగర్‌లో శ్రీ షిరిడి సాయి మందిర 23వ వార్షిక మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆదివారం ఆలయ ధర్మకర్త తమ్మవరపు మల్లికార్జునరావు, పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు దెందులూరి కృష్ణశాస్త్రి ఆధ్వర్యంలో షిరిడి సాయినాధునికి సుగంధ ద్రవ్యాలతో అర్చనలు, అభిషేకాలు, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. శిరిడి సాయిని ప్రత్యేక అలంకరణ చేశారు.

తిరువూరు : ఐడియాస్ సంస్థ ఆధ్వర్యంలో తిరువూరు భగత్‌సింగ్ కాలనీలోని నిరుపేద పిల్లలకు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. డిఎస్‌పి గీత బందు, లక్ష్మణయ్య జన్మదినం సందర్భంగా వారి అనుచరులు అన్నదానం నిర్వహించినట్లు సాంగ్స్ డైరెక్టర్ అవ్వారి శౌరి తెలిపారు.



తిరువూరులో చిన్నారులకు అన్నదానం చేస్తున్న దాతలు

కళ్ళ జోళ్లు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఐకాన్ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కళ్లజోళ్లు పంపిణీ చేశారు. నందిగామ సిఐ హానిష్ ఆధ్వర్యంలో కళ్ళజోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పండుదొర, దుర్గా మహేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.


కళ్లజోళ్లు అందజేస్తున్న దృశ్యం

జనసేన ఆధ్వర్యంలో సంబరాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిఠాపురంలో గెలుపొందిన సందర్భంగా మైలవరం నియోజకవర్గంలో తుమ్మలపాలెం గ్రామ జన సైనికులు, గ్రామ అధ్యక్షుడు చెల్లు కోటేశ్వరరావు, ఎంపీటీసీ పోలిశెట్టి తేజ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలందరికీ సంబరంగా భోజనం ఏర్పాటు చేశారు. ఈ ముఖ్య అతిథులుగా మైలవరం నియోజవర్గ ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాద్, జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన్‌రావు గాంధీ, విజయవాడ జనసేన పార్టీ విజయవాడ పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు విచ్చేశారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటు, చెడునడత, అనుమానితులకు ఆదివారం స్థానిక ఎస్ఐ 2 హైమావతి కౌన్సిలింగ్ ఇచ్చారు. రౌడీ షట్టర్లు, అధుమానితులుగా నమోదైన వారు ఎలాంటి అల్లర్లు, గొడవలకు పాల్పడవద్దన్నారు. అల్లర్లు, అలజడులకు పాలుపడితే చట్టపరమైన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. సమాజంలో సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. రౌడీ షీటర్లు, అనుమానితుల కదలికలపై నిఘా ఉందన్నారు. ప్రతివారం స్థానిక పోలీస్ స్టేషన్ వచ్చి సంతకం చేయాలన్నారు.


రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ..


మంత్రి సత్యకుమార్‌కు కనకదుర్గ ప్రభ వైభవం పుస్తకం అందజేస్తున్న ఆలయ ఇఓ రామారావు

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ ఇఒ కె.ఎస్.రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేదపండితులచే వేదాశీర్వచనం జరిపించి, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం మరియు చిత్రపటం అందజేశారు. అనంతరం మంత్రి శ్రీ మల్లేశ్వర స్వామివారి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కె.ఎస్ రామరావు మంత్రికి అమ్మవారి 'శ్రీ కనకదుర్గప్రభ వైభవం' పుస్తకాన్ని అందజేశారు.

కొండపల్లిలో కమల్ బేకరీ ప్రారంభం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి పట్టణం మెయిన్ బజార్ జామియా మసీదు ఎదురుగా ఆదివారం కమల్ బేకరీ ప్రారంభించారు. గతంలో బేకరీలో విశేష అనుభవం కలిగిన ఐ న్యూస్ రిపోర్టర్ యాకూబ్, కొండపల్లి మున్సిపల్ కౌన్సిలర్ కౌసరా బేగం ఆధ్వర్యంలో కమల్ బేకరీ ప్రారంభించారు. సూఫీమత గురువులు అల్తాన్ బాబా ప్రత్యేక ప్రార్థనలు చేసి బేకరీ ప్రారంభించారు. ఈ సందర్భంగా బేకరీ నిర్వాహకులు కౌసరా బేగం మాట్లాడుతూ మంచి క్వాలిటీతో, చక్కని రుచికరమైన కేకులు, కూల్ కేకులు, ఐస్ క్రీమ్, చాక్లెట్స్, అన్ని రకాల పఫ్లు,కూల్ డ్రింక్స్ అందరికీ అందుబాటు ధరలో అందిస్తున్నామని తెలిపారు. పుట్టినరోజు కొరకు ప్రత్యేకమైన కేకులు ఆర్డర్లపై తయారు చేసి అందిస్తామని చెప్పారు. బేకరీ రంగంలో ఏళ్ల అనుభవం, స్థానికుల అందరికీ పరిచయంతో కమల్ బేకరీ కొండపల్లి మెయిన్ బజార్లో ఏర్పాటు చేయడంతో అందరి దష్టిని ఆకర్షిస్తుంది అన్నారు.

ఆలయ నిధుల దుర్వినియోగంపై కేసు


ప్రజాశక్తి - జగయ్యపేట : సత్యనారాయణ పురంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం, శ్రీ ఆనందసాయి ఆలయంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడినందుకు షిరిడీ ఆనందసాయి సేవ కమిటీ ట్రజరర్ నకిరికంటి నాగేశ్వరావు తదితరులపై జగ్గయ్యపేట కోర్ట్ ఆదేశాలతో నాన్ -బెయిలబుల్ కేసు నమోదైంది. వీరిలో ఎ1 ముద్దాయి నకిరికంటి నాగేశ్వరావు విచారణకు సహకరించకుండా పరారైనట్టు పోలీసులు తెలిపారు.

బక్రీద్‌కు మసీదులు ముస్తాబు

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలో పోలంపల్లి, డబ్బాకుపల్లి, వత్సవాయి, భీమవరం, మంగోల్లు, తదితర గ్రామాల్లో మసీదుల్లో బక్రీద్ వేడుకలకు ముస్తాబు చేశారు. సోమవారం బక్రీదు పండుగ సందర్భంగా ముస్లింలు పెద్ద ఎత్తున ప్రార్థనలో ఏర్పాటుకు సిద్ధం చేశారు. మసీదుకు రంగులు వేసి, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆవరణలో శుభ్రంగా ఏర్పాటు చేసి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. టెంట్లు. కటౌట్లు ఏర్పాటు చేశారు.

గరుడసేవ

జగ్గయ్యపేట: మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో ఆదివారం గరుడసేవ, అమ్మవారి పల్లకీ సేవా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి గరుడసేవ కార్యక్రమంలో భాగంగా ఆలయఅర్చకులు స్వామివారికి కర్పూర హారతి ఇచ్చారు. మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రాంగణంలో గరుడసేవ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం యోగానందా చార్యులు, మురళీధారాచార్యులు, వేణుమాధవ్ ఆచార్యులు వేదమంత్రోచ్ఛరణలతో గరుడ సేవ నిర్వహించారు.


గరుడసేవలో ఆలయ ప్రధాన అర్చకులు

కేసరపల్లిలో పారిశుధ్యం అధ్వానం



ప్రజాశక్తి-గన్నవరం: ఏ రోడ్డు చూసినా ఏమున్నది గర్వకారణం.. అంతా దుర్గంధ భరితం.. ఇదీ గన్నవరం మండలం కేసరపల్లిలో ఎవరిని కది పినా చెబుతున్న మాటలు. సుందరయ్య కాలనీ రోడ్డులో శ్మశాన వాటిక వద్ద చెత్త కుప్పలు ఎరుకుపోయాయి. పెంటపోగులు రోడ్డు పక్కనే వేస్తు న్నారు. వాసలకు చెత్త కుళ్లిపోయి దురా ్వసన వస్తుంది. పెంటపోగునుండి విపరీతమైన కంపు వస్తుంది. కాలనీకి వెళ్లాలంటే చెత్తకుప్ప ల వద్ద ముక్కు మూసుకోవాల్సిందే. పందులు, కుక లు స్వైర విహారం చేస్తున్నాయి. ఒకటే దుర్వానన వస్తుందని జనాలు చెబు తున్నారు. నిత్య తున్నారు. ట్రాఫిక్ ఉండే ఈరోడ్డులో చెత్త కుప్పలు వేసినా తీసే నాధుడు లేరని నివాశితుడు చలమయ్య చెప్పారు. చెత్త కుప్పలు, మాంసం వ్యర్థాలకు నిలయంగా మారింది. గద్దలు ఎగురుతూ వ్యర్థాల కోసం ఆకాశంలో సంచరిస్తున్నాయి. బస్సులు, లారీలు, వాహనాలు అటుగా వెళ్తున్న సమయంలో వానతో వాహనచోదకులు అగచాట్లు పడు తున్నారు. పందులు సంచరిస్తున్నాయి. ఈ పారిశుద్ధ మెరుగుదలకు కొత్తగా వచ్చిన అధికారి చర్యలు తీసుకోవడం లేదని నివాశితులు చెబుతున్నారు. పది వేల జనాభా ఉన్నఈ పంచాయ తీలో పారిశుద్ధం పూర్తిగా దెబ్బతిందని, ప్రజలంతా రోగాలతో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రక్షితమంచి నీటి ట్యాంకుల రోడ్డులో చెత్తకుప్పలే కనిపిస్తున్నాయి. పారిశుధ్యంపై దష్టి పెట్టడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. చెత్త కుప్పల నుండి వస్తున్న దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. చెత్త కుళ్లిపోయి మరింత కంపువస్తుంది. పెంట పోగుల వల్ల అంటువ్యాధులు ప్రబలే పరిస్థితి ఉంది. వందలాది మంది పిల్లలు స్కూలుకు వస్తుంటారు. దుర్వాసనతో వారిబాధలు వర్ణాతీతం. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుధ్య మెరుగుదలకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రాత్రి, పగలూ దోమలతో అవస్థలు : యంకాయమ్మ



చెత్త కుప్పల నుండి వస్తున్న దుర్వాసనతో పాటు దోమల వల్ల చస్తున్నాం. రాత్రి, పగలూ తేడా లేకుండా కుట్టేస్తున్నాయి. ముఖ్యం గా ఈగలు మరింత ఇబ్బంది పెడుతున్నాయి. రోగాలతో ఆసుపత్రికి పరుగులు తీస్తున్నాం. రోగాలొచ్చి జనాలు చస్తేగానీ అధికారులు స్పందించాలి.

ఇళ్లలో ఉండలేకపోతున్నాం : సూర్యనారాయణ.



మురుగు కాల్వలు పారడం లేదు. చెత్త కుప్పలు తీసే వారేలేరు. దీనికి తోడు నాలుగు రోజు లుగా వానలు పడుతూనే ఉన్నాయి. డ్రైనేజీలు నిండిపోయి మురుగు రోడ్లపైకి వస్తుంది. చెత్త కుప్పలు కుళ్లిపోయి దుర్వాసన కొడుతున్నాయి. ఈగలు పెరిగాయి. ఇళ్లలో ఉండలేని పరిస్థితి. మండల స్థాయి అధికారులైనా పట్టించుకోవాలి.

గోపువానిపాలెం అభివృద్ధికి కృషి : యార్లగడ్డ



ప్రజాశక్తి-పమిడిముక్కల: గోపువానిపాలెం గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని గ్రామ సర్పంచ్ యార్లగడ్డ బోశయ్య అన్నారు. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధికి పాటుపడతామని చెప్పారు. అమరావతి రాజధానిగా రాష్ట్రంలో అభివృద్ధితో పాటు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు.

విజయోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-చల్లపల్లి: ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిందని అవనిగడ్డ నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. ఆదివారం రాత్రి చల్లపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో విజయోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిధిగా విచ్చేసిన వెంకట్రామ్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు చోడగం విమల్ కష్ణ, బొందలపాటి వీరబాబు, పసుపులేటి రవికుమార్, మురళీకృష్ణ, గోళ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



చీరలు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి: సమాజ సేవలో వాసవీ క్లబ్ నిత్యం ముందుంటుందని వాసవి క్లబ్ అధ్యక్షురాలు మాజేటి అమరవాణి అన్నారు. ఆదివారం వాసవి క్లబ్ చల్లపల్లి శాఖ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నిరుపేద మహిళలకు చీరలు పంచిపెట్టారు. గౌడ రామాలయం, రామానగరం రామాలయాలకు వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేశారు. ఉత్తమ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందచేశారు. ట్రాఫిక్ పోలీసులకు మాస్కులు, టవల్స్, రేడియం జాకెట్స్ అందచేశారు. వద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు అందచేశారు. విద్యార్థులకు స్టేషనరి, వద్దులకు చేతి కర్రలు అందచేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గోళ్ళ వెంకటరత్నం, ట్రెజరర్ ఎంవీఎస్ కిరణ్, వరదా హరిగోపాల్, ఉరిమి మల్లికార్జునరావు, వరదా రవికుమార్, దింటకుర్తి శ్రీనివాసరావు, అద్దేపల్లి పైడేశ్వరరావు, తమ్మన సతీష్ పాల్గొన్నారు.



సాంకేతికతను ఫొటోగ్రాఫర్లు అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఫొటోగ్రాఫర్లు అందిపుచ్చుకోవాలని పలువురు నిపుణులు సూచన చేశారు. ఆదివారం అవనిగడ్డలోని అజంతా కాన్ఫరెన్స్ హాల్లో టీవీ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అప్పికట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ ఫొటోగ్రాఫర్లు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాజిక దృక్పథం నేపథ్యంలో దివిసీమలోని అవనిగడ్డ నాగాయలంక కోడూరు మోపిదేవి మండలాలకు చెందిన ఫొటోగ్రాఫర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రాఫర్లు చెన్నగిరి లలితా మోహన్ రత్నానంద్, మేడా రాజారావు, సింహాద్రి కృష్ణప్రసాద్, మోపిదేవి అంజలి శంకర్, శరత్‌చంద్ర, చేబ్రోలు రామకృష్ణ, బాసులంక బాబు, కోడూరు శ్రీనివాసరావు, ఓడుగు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



బుద్ధప్రసాద్‌పై అసత్య ఆరోపణలు మానుకోవాలి : శేషబాబు



ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌పై వైసిపి మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అసత్య ఆరోపణలు మానుకోవాలని జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషబాబు హితవు పలికారు. ఆదివారం ఆయన స్వగహం వద్ద విలేకరులతో మాట్లాడుతూ అవనిగడ్డ పంచాయతీ పరిధిలోన బందలాయి చెరువు గ్రామానికి చెందిన రైతు తన పొలంలో మట్టితోవ్వుకుంటుంటే బుద్ధ ప్రసాద్ ఆపించాడంటూ ఆరోపణలు చేయటం తగదన్నారు. ఆయన తన చేలో మట్టిని మరో చేలోకి తరలించడం కాకుండా ఊరిలోకి తరలించి అమ్ముకుంటుంటేనే పోలీస్ రెవిన్యూ శాఖ వారు అడ్డుకున్నారని గుర్తు చేశారు. వాస్తవం అదైతే దానికి విరుద్ధంగా ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటున్నారంటూ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో మీరు మీ షాడో నాయకుడు చేసినట్లుగా ఎక్కడ కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం లేదన్నారు ఇప్పటికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఇంకా మట్టి ఇసుక అమ్ముకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా బుద్ధ ప్రసాద్ 20 సంవత్సరాల తర్వాత కాలువల వెంట తిరుగుతున్నారంటూ హేళన చేస్తున్నారని ఆయన ఎప్పుడు రైతుల పక్షానే నిలబడ్డారని తీర ప్రాంత భూములకు సాగునీటి కోసం ఆక్విడేట్టు పనులకు సంబంధించి నిర్లక్ష్యంపై నిలదీయడం నిరంతరం రైతుల కోసమే పోరాడారు అనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. బుద్ధ ప్రసాదును విమర్శించే అర్హత రమేష్ బాబుకు లేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నాగిరెడ్డిని వెంటబెట్టుకొని గ్రామాల్లో తిరిగి గెలిచాక చిన్ననాటి స్నేహితుడు అంబటి రాంబాబు ఇరిగేషన్ మంత్రి అయినప్పటికీ నియోజకవర్గానికి చేసిన మేలేమైనా ఉందా అని ప్రశ్నించారు. ఇప్పటికే ప్రజా తీర్పుతో వైసిపి నాయకులు మాట్లాడే అర్హత కోల్పోయారన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ బోడే ప్రసాద్

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం : బోడే

ప్రజాశక్తి-కంకిపాడు: వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన ఆదివారం మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని చెప్పి వైసిపి ప్రభుత్వం యువతను మభ్య పెట్టిందన్నారు. విధ్వంసర విధానాలతో ప్రజల్ని పక్కదారి పట్టించారన్నారు. ఈ కార్యక్రమంలో సూదిమల్ల రవీంద్రప్రసాద్, ముప్పా రాజా, దేవినేని రాజా, తుమ్మలపల్లి హరికృష్ణ, పులి శ్రీనివాసరావు, వై.జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం విద్యా వ్యవస్థను చక్కదిద్దాలి

ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు సాయిశ్రీనివాస్

ప్రజాశక్తి-గుడివాడ: విద్యావ్యవస్థను చక్కదిద్దితే ప్రభుత్వానికి తగిన సహకారం అందిస్తాం ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ సాయిశ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక ఎజికె పాఠశాలలో ఎస్‌టియు ప్రధమ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు సాయిశ్రీనివాస్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా పాఠశాలల్లో బోధనా, సిలబస్ పరంగా ఉపాధ్యాయుల సమస్యలు నెలకొని ఉన్నాయని, వాటిని నూతన ప్రభుత్వం సరిచేసి విద్యారంగాన్ని ఒక గాడిలో పెట్టవలసిన అవసరం ఉందన్నారు. దీనికి ఎస్‌టియుగా సహాయం అందిస్తామన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన జీవో 117 వల్ల ప్రాథమిక పాఠశాలలు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందని, ఇచ్చిన హామీ మేరకు ఆ జీవోను తక్షణమే రద్దు చేయాలన్నారు. ఉపాధ్యాయులకు 2011 పిఆర్సిలో ఉన్న లక్షలాది రూపాయల బకాయిలు, గత 5 ఏళ్ల నుంచి పెండింగ్‌లోనే ఉన్న డి.ఏ బకాయిలు సంపాదిత సెలవు బకాయిలు విషయమై నూతన ప్రభుత్వం సానుకూల దష్టితో పరిష్కరించాలని ఆయన కోరారు. గత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై ఏ రోజు సానుకూల దక్పథంతో వ్యవహరించలేదని, పైగా ఉద్యోగులను ఉపాధ్యాయులను అవమానించే వైఖరితో వ్యవహరించిందని అందుకు తగిన ఫలితం చవిచూడడం జరిగిందన్నారు. తమ ఉద్యమాలు, పోరాటాలు కేవలం తమ సమస్యలు పరిష్కారం పైన, విధానపరమైన నిర్ణయాలపై మాత్రమే ఉంటుందన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలలను వెంటనే ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఒత్తిడిని కలుగజేస్తున్న యాప్‌లను తగ్గించాలని, బోధనేతర పనులను ఉపాధ్యాయులకు తొలగించాలని, ఏపిజి ఎల్ఐ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షులు పి.ఇమ్మానుయేల్, ప్రధాన కార్యదర్శి డి.చంద్రశేఖర్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి మాధవరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజశేఖర్, ఏ.ఎస్.వి ప్రసాద్, మూర్తి జిల్లాలోని పలు మండలాల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

కోళ్ల వ్యాన్‌ను ఢీకొన్న కంటైనర్

పెడన: కృత్తివెన్ను ఘటన మరువక ముందే పెడనలో మరో ప్రమాదం చోటుచేసుకుంది. ఆదివారం తెల్లవారుజామున 2.30 గంటల ప్రాంతంలో రొయ్య తలకాయల వ్యర్థాలు తీసుకెళ్లే కంటైనర్‌ను తోటమూల ఆంజనేయ స్వామి గుడి వద్ద కోళ్ల వ్యాన్ ఢీకొంది. పెడన టౌన్ నుండి బంటుమిల్లి నేరుగా వెళ్తున్న కోళ్ల వ్యాన్ రాంగ్ రూట్లో వచ్చి కంటైనర్‌ను ఢీకొంది. ఈ ఘటనలో కోళ్ల వ్యాన్ డ్రైవర్‌కు తృటిలో ప్రాణాపాయం తప్పింది.

ఆటో ట్రాన్స్‌మిషన్‌తో స్కోడా కుషాక్ ఆనిక్స్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్కోడా ఆటో ఇండియా తమ నిరంతర వ్యూహాల్లో భాగంగా, 5-స్టార్ సేఫ్ ఫ్లీట్లో నూతన కారును మార్కెట్లోకి టేసుకువచ్చినట్లు సంస్థ ప్రతినిధి కె.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కుషాక్ ఆనిక్స్ ఏటీ పేరుతో సరికొత్తగా తీసుకు వచ్చినట్లు తెలిపారు. స్కోడా అభిమానులు, వినియోగాదరులకు అధిక విలువను అందించే లక్ష్యంతో ఆనిక్స్ పేరుతో సరికొత్తగా టీసుకు వచ్చినట్లు తెలిపారు. నిజానికి వినియోగదారుల ఫీడ్ బ్యాక్ ఆధారంగా ఈ కారుని 2023 మొదటి త్రైమాసికరంలో విడుదల చేశారన్నారు.. ఇప్పుడు స్కోడా ఆటో ఇండియా, తాజాగా వినియోగాదురుల ఫీడ్ బ్యాక్ ఆధారంగా, ఇప్పుడు కుషాక్ ఆనిక్స్‌లో ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. సరికొత్త ఫీచర్లతో మరింత మెరుగుపరిచినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో పునుగు పిల్లి బలి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజక వర్గం, చందర్ల పాడు మండలం వెలది కొత్తపాలెం పోపూరు వెళ్లే రోడ్లో పునుగు పిల్లి సంచరి స్తుండగా, వాహనం ఢీ కొట్టి అక్కడికక్కడే మృతి చెందింది. వేటగాళ్ల నుండి పునుగు పిల్లలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. తిరుమల అడవుల్లో తిరగాల్సినవి చిన్న చిన్న పిల్లలు పల్లెటూరులో కూడా సంచరిస్తున్నాయి. అటవీ శాఖ అధికారులు పునుగు పిల్లులను కాపాడాలని పలువురు కోరుతున్నారు.





దుర్గమ్మకు బంగారు హారం


ప్రజాశక్తి - వన్‌టౌన్ : ముంబైకు చెందిన అహిల్య వసంతరావు పాటిల్, కుటుంబ సభ్యులు అమ్మవారి అలంకరణ నిమిత్తం కానుకగా 59 గ్రాముల బరువు గల బంగారు హారంను ఆలయ అధికారులను కలిసి ఆదివారం దేవస్థానానికి అందజేశారు. ఆలయ అధికారులు దాత కుటుంబానికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

డిపిఆర్‌టియు రాష్ట్ర మహిళా కార్యదర్శిగా అనురాధ

ప్రజాశక్తి - గంపలగూడెం : తోటమూలకు చెందిన నండ్రు అనురాధ డిపిఆర్‌టియు రాష్ట్ర మహిళా కార్యదర్శిగా నియమితుల య్యారు. ఆదివారం విజయవాడలో ఆ శాఖ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీనివాస్ ఈ మేరకు ఉత్తర్వులు అందజేశారు. ఈ పదవిని సమర్థవంతంగా వినియోగించాలని అనురాధను డిఎస్ కోరారు.



అనుమతుల్లేని వెంచర్లు



- అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్లపై ఎంఎల్‌ఎ ఆగ్రహం
- అధికారులను మచ్చిక చేసుకుంటూ కొందరు అక్రమాలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్లపై నందిగామ ఎంఎల్ఎ సీరియస్ అయినట్లు సమాచారం. నందిగామ పట్టణానికి ఆనుకుని, పట్టణ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో సిఆర్డిఎ అనుమతులు లేకుండా ఐదు సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వెంచర్లు నిర్మాణం చేస్తున్నారు. పూర్తి చేసిన, వ్యవసాయ భూములకు సంబంధించి కన్వర్షన్ లేకుండా రియల్ ఎస్టేట్ ప్లాట్ వేసిన అక్రమార్కులపై ఎంఎల్ఎ సీరియస్‌గా వున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి స్థానిక సంబంధించిన అధికారులతో ఎంఎల్ఎ సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. ప్రస్తుత శాసన సభ్యురాలు ఈ అక్రమాలకు సంబంధించిన విషయంలో సిరియస్‌గా ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎంతకు తెగించారంటే కనీసం ఒక ఎకరం విస్తీర్ణంలో వేసిన రియల్ ఎస్టేట్ ప్లాట్‌లకు సంబంధించి పది శాతం కామన్ సైట్‌ను సైతం మున్సిపల్‌కు లేదా అప్పటి పంచాయతీ లేదా నగర పంచాయతీకి అప్పగించలేదు. పైగా తాము వేసే రియల్ ఎస్టేట్ ప్లాట్‌కు ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూములను సైతం కబ్జా చేసి మరీ ప్లాట్లు వేసి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యంగా నందిగామ రైతు పేట డౌన్‌లో సమాధుల పక్కన, మునేరు వరకు కొట్టుకు పోయే పొలాలను అక్రమంగా రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మార్చి అమాయక ప్రజలకు అంటగడుతున్నారు. ఈ వ్యవహారంలో 2019 నుంచి 2,824 వరకు వీరి అక్రమాలకు అంతే లేకుండా పోయింది. ఈ కాలం మధ్యలో మున్సిపల్ చట్టానికి విరుద్ధంగా జిప్లస్ త్రీ పర్మిషన్‌లతో కొంతమంది అధికారులను మచ్చిక చేసుకొని ఐదు నుంచి ఆరు ఫ్లోర్ వేసి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహించే వారు వ్యవసాయ భూములకు పర్మిషన్‌లు లేకుండా ఏకంగా ప్రైవేటు సర్వేయర్ల ద్వారా ప్లాట్‌లు వేశారు. ప్రభుత్వ భూములను సైతం కబ్జా చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్ వేశారు. నందిగామ చుట్టూ శివారు ప్రాంతాల నుంచి ప్రవహించే ఎన్ఎస్‌పి కాలువలను, ఆర్‌డబ్ల్యుఎస్ కాలువలను మింగి ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఇవ్వని సంబందించిన అధికారులకు తెలిసినా తమకు ముట్టింది చాలు ఎవరు ఎలాపోతే మాకేమిటి అన్న చందంగా తయారయ్యారు. ప్రస్తుతం నందిగామ మార్కెట్ యార్డ్ వెనుక భాగంలో ఉన్న ప్రభుత్వ కాలువను అక్కడి నుంచి నందిగామ విజయవాడ రోడ్డులో ఉన్న రైతుపేట డౌన్ వరకు ఉన్న ఈ కాలువను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రస్తుతం కనుమరుగు చేశారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - తిరువూరు : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో తిరువూరు నాగార్జున పాఠశాలలో ఆదివారం నిర్వహించిన షుగర్, బిపి రెగ్యులర్ వైద్య శిబిరానికి 1000 మంది రోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ వల్లభనేని రవీంద్ర మాట్లాడుతూ తిరువూరులో ఇదే స్కూల్‌లో క్రమం తప్పకుండా కొనసాగిస్తున్న ఈ వైద్య శిబిరం ఆదివారం క్యాంప్‌తో 11 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాతో పాటు ఖమ్మం ఏలూరు జిల్లా నుండి షుగర్, బిపి రోగులు అధిక సంఖ్యలో వస్తున్నారని చెప్పారు. క్యాంపుకు వచ్చే రోగులకు జెవివి వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివన్నారు. దీనికి తోడు తాము ఇచ్చే మందులు రోగులకు ఎంతో సత్ఫలితాలు ఇవ్వటం వల్ల వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. కేవలం మందులపై మాత్రమే ఆధార పడకుండా సరైన ఆహార నియమాలు పాటిస్తూ, వ్యాయామం చేస్తేనే బి.పి, షుగర్ అదుపులో ఉంటాయని తెలిపారు. వరి అన్నాన్ని ఒక్క పూటకే పరిమితం చేసి, తృణ ధాన్యాలను వినియోగించాలన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు రాజేశ్వరి, రామ కోటేశ్వరరావు, జెవివి వాలంటీర్లు, వాహినీ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న స్థానికులు

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గత రెండు నెలల నుంచీ ప్రతి ఆదివారం దాహార్తులకు మజ్జిగ పంపిణీ సేవాకార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హరివిల్లు ఫౌండేషన్. అధ్యక్షులు ఎం.శశికాంత్ తెలిపారు. సింగ్‌నగర్‌లోని పిఅండ్‌టి కాలనీలోని తమ కార్యాలయం వద్ద పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.శశికాంత్ మాట్లాడుతూ గత రెండు నెలలుగా తమ ఫౌండేషన్ తరపున నగరంలోని వివిధ ప్రాంతాలలోని ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని, అన్నారు. ఫౌండేషన్ సీనియర్ సభ్యులైన .ఎం. బాలసూర్యనారాయణ మాట్లాడారు. మజ్జిగ పంపిణీ ముగింపు కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి అయిన డా.ఎం. వి.శరత్ కుమార్, సభ్యులు ఎస్ కె.హాబీబ్ బాషా, ఎం.వి.ఎస్.ఎన్. ప్రసాద్,పత్తికాయల లక్ష్మణరావు, షణ్ముక్, సభ్యురాళ్లు ఎం.శ్రీదేవి, ఎం.శోభారాణి, కిరణ్మయి, తదితరులు పాల్గొని తమ సేవలను అందజేశారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

జగన్ ఫర్నీచర్‌ను ప్రభుత్వానికి అప్పగించాలి : ఎంఎల్‌ఎ సౌమ్య

ప్రజాశక్తి - నందిగామ : తన ఇంట్లో దాచుకున్న విలువైన ఫర్నిచర్‌ను, వస్తువులను మాజీ సిఎం జగన్ ప్రభుత్వానికి అప్పజెప్పాలని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, తాడేపల్లిలో జగన్ తన సొంత ఇంటి కోసం.. నిబంధనలకు విరుద్ధంగా తన ఇంటిని సీఎం క్యాంప్ కార్యాలయంగా మార్చుకుని, దీని కోసం సుమారు రూ.కోట్ల ప్రజాధనం దోచుకున్నారని ఆరోపించారు. దోచుకుని దాచుకున్న జగన్ ఇంట్లోని ఫర్నీచర్.. విలువైన వస్తువులను ప్రభుత్వానికి లెక్కచెప్పి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు.



అసెంబ్లీలో ఉన్న ఒక కుర్చీ, సోఫా తన క్యాంప్ కార్యాలయంలో ఉందని మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్‌పై కేసు పెట్టిన వైసీపీ ప్రభుత్వం.. ఆయనను దొంగగా ముద్ర వేసి. ఆత్మహత్య చేసుకునేలా చేశారని సౌమ్య మండిపడ్డారు. జగన్ క్యాంపు నివాసానికి సెక్యూరిటీ, ఫర్నీచర్ రూపేణా రూ.3 కోట్ల 63 లక్షల వ్యయం చేసిన జీవోను కూడా బయటకు తీశారు. 2024 ఎన్నికల్లో కనీసం ప్రతిపక్ష హోదా కూడా రాకుండా ప్రజలు తీర్పు ఇవ్వడంతో ఇప్పుడు తన క్యాంపు కార్యాలయంలో ఉన్న ప్రభుత్వ ఫర్నీచర్‌ను జగన్ ఎందుకు వెనక్కి పంపలేదని నిలదీశారు.

సీజ్ చేసిన వాహనాలకు వేలం పాట

ప్రజాశక్తి - వత్సవాయి : ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వివిధ రకాల వాహనాలకు ఈనెల 18న బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు జగ్గయ్యపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మణికంఠ రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు జగ్గయ్యపేట తర గుంటపాలెం ఆఫీసులో వేలంపాట నెరవేరు స్తున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఆఫీసులో సంప్రదించాలని పేర్కొన్నారు.

పాదయాత్ర

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఎన్నికల్లో విజయం సాధించిన సిఎం చంద్రబాబు పాలన ఎలాంటి ఆటంకం లేకుండా సాగాలని కోరుతూ పట్టణ బిజెపి అధ్యక్షుడు గోలి రాఘవ ఆదివారం తిరుమలగిరి నుండి తిరుపతి తిరుమల వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట అసెంబ్లీ కన్వీనర్ మన్నె శ్రీనివాసరావు, జిల్లా కోర్ కమిటీ సభ్యుడు కీసర రాంబాబు, అసెంబ్లీ ఇన్చార్జ్ కోల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ రాజగోపాల్ దంపతులు దేవస్థానం వరకు పాదయాత్ర

కూటమి అధికారంలోకి వచ్చిన సందర్భంగా వేదాద్రి ప్రముఖ పుణ్యక్షేత్రం యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వరకు స్థానిక ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య, ఆయన సతీమణి శ్రీరాం శ్రీదేవి అమ్మాజీ పాదయాత్ర నిర్వహించారు. పట్టణంలోని బంగారు కొట్ల సెంటర్ వద్ద గల విఘ్నేశ్వరస్వామికి కొబ్బరికాయలు కొట్టి స్థానిక కూటమి మహిళలు, కార్యకర్తలతో కలిసి జగ్గయ్యపేట ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, సతీమణి శ్రీరాం శ్రీదేవి అమ్మాజీ, శ్రీరాం చిన్నబాబు సతీమణి శ్రీవల్లి పాదయాత్ర చేసి మొక్కును తీర్చుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.